క్లుప్తంగా

కేజీబీవీ అధ్యాపక పోస్టుల మెరిట్ లిస్ట్

సిరిసిల్ల ఎడ్యుకేషన్: జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న మహిళా అధ్యాపక పోస్టుల భర్తీకి జూలై 2023లో నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల మెరిట్ జాబితా విడుదల చేసినట్లు డీఈవో వినోద్ తెలిపారు. అధికారిక వెబ్‌సైట్‌లో వివరాలు ఉన్నాయని, ఎంపికైన అభ్యర్థులు ఈనెల 20న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఒరిజినల్, ఒక సెట్ జిరాక్స్ ధ్రువపత్రాలతో ఉదయం 10 గంటలకు డీఈవో కార్యాలయంలో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 96429 59599, 94931 11179 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం



వేములవాడఅర్బన్: వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి, మల్లారం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మమాట- అంగన్‌వాడి బాట కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు పౌష్టికాహారం, పరిశుభ్రతపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఐదేళ్ల లోపు పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలన్నారు. సూపర్‌వైజర్ సరిత, వాణిశ్రీ, లక్ష్మి, నర్సవ్వ, జ్యోతిరాణి, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల వితరణ



ప్లేట్లు అందజేస్తున్న దాతలు

గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేటలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని 300 మంది విద్యార్థుల కోసం పలువురు దాతలు బుధవారం మధ్యాహ్న భోజన ప్లేట్లను అందించారు. ముచ్చర్లకు చెందిన పూర్వ విద్యార్థి వంగ లింగారెడ్డి, లింగన్నపేటకు చెందిన తల్లి కుమారులు విమల, మోహన్‌లు సుమారు రూ. 21వేల విలువ చేసే 300 ప్లేట్లు, 50 గ్లాసులు, ఐదు స్టీల్ టబ్స్ వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రధానాపాధ్యాయుడు గంగారాం, రిటైర్డ్ ఉపాధ్యాయులు అశోక్, ఆంజనేయులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు ఎంపిక పరీక్ష

ముస్తాబాద్: ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు విద్యార్థులకు దేహదారుఢ్య పరీక్షలను బుధవారం నిర్వహించారు. పోతుగల్ జెడ్పీ స్కూల్ మైదానంలో రన్నింగ్, హైజంప్, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించామని పీఈటీ రాజశేఖర్ తెలిపారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లోని స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను జిల్లాస్థాయి పరీక్షలకు ఎంపిక చేశామన్నారు. రెండు రోజుల పాటు జరిగే దేహదారుఢ్య పరీక్షలను గురువారం కూడా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పీఈటీలు అనిల్, పర్శరాములు, శ్రీనివాస్, శ్యాంసుందర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదికి సన్మానం

తంగళ్లపల్లి: మండల కేంద్రానికి చెందిన న్యాయవాది బొల్లారం ప్రదీప్‌కుమార్‌ను సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ప్రదీప్ కుమార్ న్యాయవాదిగా ఉంటూ పోటీపరీక్షలు రాసి హాస్టల్ వార్డెన్‌గా ఇటీవల ఉద్యోగం సాధించారు. తోటి న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తంగళ్లపల్లి వెంకటి, ఉపాధ్యక్షుడు సజ్జనం అనిల్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడిగా పట్నం ప్రసాద్

బోయినపల్లి: మండల ఐజేయూ ప్రెస్‌క్లబ్ ఎన్నికలు బుధవారం జరిగాయి. అధ్యక్షుడిగా పట్నం ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా గడ్డం తిరుపతి, గజ్జెల శ్రీనివాస్, కత్తెరపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ వేణుగోపాల్, కోశాధికారిగా కాసరపు శ్రీధర్ గౌడ్, కార్యదర్శిగా అతికం రాజశేఖర్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా మైలారం మహేష్, కూస రవి, కార్యవర్గ సభ్యులుగా దుంపేటి శ్రీనివాస్, పెంతల సంపత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎడ్ల బండ్ల ప్రదక్షిణ

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి గ్రామంలో ఎల్లమ్మ జాతరలో భాగంగా బుధవారం ఆలయం చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదక్షిణ నిర్వహించారు. గ్రామస్తులు ఎల్లమ్మ జాతరలో పాల్గొన్నారు.పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



- గ్రామాల్లో వరుస చోరీలు
- భయాందోళనలో ప్రజలు
- దొంగతనాలు అరికట్టాలని విజ్ఞప్తి

చివరి ఇళ్లే టార్గెట్



మండలకేంద్రంలోని పుల్కం జలేందర్‌కు చెందిన కిరాణా దుకాణంలో గత నెల 22న తాళాలు పగులగొట్టి రూ.40 వేల విలువైన సిగరెట్ ప్యాకెట్లు, రూ.10 వేల నగదు ఎత్తుకెళ్లారు. ఈనెల 13న కోనరావుపేట మండలం కనగర్తిలో ఇంటి తాళాలు పగులగొట్టి దొంగలు బీభత్సం సృష్టించారు. ఇంట్లో సుమారు రూ.10 వేల నగదు అపహరణకు గురైంది.



కనగర్తిలో చిందరవందరగా పడేసిన వస్తువులు (ఫైల్)

కోనరావుపేట: వరుస చోరీలతో మండలంలోని పలు గ్రామాల బెంబెలెత్తుతున్నారు. గ్రామాల్లో చివరగా ఉన్న తాళం వేసి ఉన్న ఇళ్లనే టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఏదైనా పని నిమిత్తం బయటకు వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు.

తాళాలు వేసి ఇళ్లే లక్ష్యం..

చాలా వరకు దొంగతనాలు వేసవిలోనే జరుగుతున్నాయి. వేసవి సెలవులు ఉండడంతో చాలామంది తీర్థయాత్రలు, బంధువుల ఇళ్లకు వెళ్తుంటారు. తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి దోపిడీ చేస్తున్నారు.

కనిపించని రక్షక దళాలు

మండలంలోని పలు గ్రామాల్లో పోలీసుల ఆధ్వర్యంలో గతంలో గ్రామ రక్షక దళాలు ఏర్పాటు చేశారు. గ్రామాల్లోని కొంతమంది యువకులను ఎంపిక చేసి వారికి కర్రలు, టార్చిలైట్లు అందజేశారు. రోజూ వారు గ్రామంలో గస్తీ కాసేవారు. గత కొంతకాలంగా వాటిని పట్టించుకోవడం లేదు.

ఇటీవల జరిగిన సంఘటనలు

- గతనెల 23న శివంగాలపల్లి గ్రామానికి చెందిన వొంటెల అమతవ్వ ఇంటికి తాళం వేసి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లో వస్తువులు చిందర వందరగా చేశారు.
- మే 19న కనగర్తిలోని చివరగా ఉన్న నాలుగు ఇళ్ల తాళాలు పగులగొట్టి ఇంట్లో బీభత్సం సృష్టించారు.
- ఏప్రిల్ మామిడిపల్లి గ్రామానికి చెందిన హుస్సేన్ బీ ఇంట్లో 8 తులాల బంగారు అభరణాలు, చెవుల కమ్మలు, 20 తులాల వెండి గొలుసులు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకెళ్లారు. ఇదే గ్రామానికి చెందిన మరో మహిళ ఇంటి తాళాలు కూడా పగులగొట్టారు.వీటితో పాటు పలు గ్రామాల్లో సంఘటనలున్నాయి.

పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం

గ్రామాల్లో రోజూ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. ఓ వైపు పెట్రోలింగ్, మరో వైపు బ్లూకోల్ట్స్ సిబ్బంది రోజూ తిరుగుతున్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలి. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలి

– ప్రశాంత్‌రెడ్డి, ఎస్సై, కోనరావుపేట



ముస్తాబాద్: ముస్తాబాద్ – పోతుగల్ రహదారి పక్కన ఇష్టానుసారంగా చెత్త వేస్తున్నారు. వాహనాలపై సంచులతో చెత్తను తీసుకొచ్చి రోడ్డు పక్కనే ఇలా పారేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతోంది. రైతులు, వాహనదారులు ఈ దారిగుండా వెళ్లే సమయంలో ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ అధికారులు దృష్టిసారించి చెత్త పారవేయకుండా చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : రమేశ్, ఈవో, సెల్‌నెంబర్:9866964956

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

క్షయవ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



చందుర్తి : బండపల్లిలో టీబీపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కోనరావుపేట: మండలంలోని గొల్లపల్లి (వట్టిమల్ల)లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. 12 మందిని ఎక్స్‌రే కోసం మెడికల్ కళాశాలకు పంపించారు. గ్రామానికి చెందిన 15 మంది శాంపిళ్లను సిరిసిల్ల ల్యాబ్‌కు పంపించారు. మండల వైద్యాధికారి వేణుమాధవ్ టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. వ్యాధిగ్రస్తులు తీసుకునే జాగ్రత్తల గురించి వివరించారు. సూపర్ వైజర్ మెర్సీ, రషీద్, టీబీ సూపర్ వైజర్ జేత్య, ఎంఎల్‌హెచ్‌పీ అరుణ్ చందు, ఏఎన్‌ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చందుర్తి : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు టీబీ నిర్మూలన కోసమే టీబీ ముక్త్ భారత్ అభియాన్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సురేశ్‌కుమార్ అన్నారు. బండపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ టీబీ లక్షణాలున్న వారిని గుర్తించామన్నారు. ఆహారపు ఆలవాట్లు పాటించడం, మద్యం, ధూమపానానికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ నవ్యజ్యోతి, సీహెచ్‌వో శశికళ, మణెమ్మ, విజయరాణి, సూపర్ వైజరు గంగాధర్, ఎఎన్‌ఎం వజ్ర, ఆశ కార్యకర్తలు రమణ, వసంత, జ్యోతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



మాట్లాడుతున్న ఎస్సై అశోక్

ఇల్లంతకుంట: సీసీ కెమెరాలతో నేరాలు నియంత్రించవచ్చని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు. మండలంలోని దాచారం ప్రాథమిక పాఠశాలలో బుధవారం సీసీ కెమెరాలు ప్రారంభించి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. పదిలో గొడుగు భావన అనే విద్యార్థిని మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించగా ఎస్సై ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలాగౌడ్, సీనియర్ ఉపాధ్యాయుడు టి నరేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ బాలరాజు, ఏఎంసీ డైరెక్టర్ నర్సింహులు, చంద్రశేఖర్ యాదవ్, గంగాధర్, బర్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల ఉపాధి కాపాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ముస్తాబాద్: స్వర్ణకారుల ఉపాధిని కాపాడాలని స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య కోరారు. ముస్తాబాద్‌లో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వర్ణకారుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ...కార్పొరేట్ కంపెనీల పెత్తనంతో స్వర్ణకారులు రోడ్డున పడుతున్నారన్నారు. మండలకేంద్రంలో ఓ దుకాణం అక్రమంగా నిర్వహిస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. దీక్షలు, ఆందోళనలు చేశామని, దుకాణం మూసివేస్తామని హామీ ఇచ్చి విరమింపజేశారన్నారు. ఇప్పటివరకు హామీని నేరవేర్చలేదన్నారు. స్వర్ణకారులు శ్రీనివాస్, వెంకటేశ్, జగన్నాథం, అనిల్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

కుంటయ్యకు నివాళి

తంగళ్లపల్లి: మండలంలోని అంకుషాపూర్ ఎంపీటీసీ కరికబోయిన కుంటయ్య మంగళవారం పురుగుల మందు తాగి మృతిచెందగా బుధవారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. అంత్యక్రియలకు కుంటయ్య స్నేహితులు, సన్నిహితులు, బంధువుల రాకతో గ్రామం కిక్కిరిసిపోయింది. తమ మిత్రుడు తమ నుంచి దూరమయ్యాడని కన్నీరుమున్నీరయ్యారు. అన్ని పార్టీల నాయకులు, మండల ప్రజలు కుంటయ్య అంతిమయాత్రలో పాల్గొన్నారు.



నోట్‌బుక్స్ పంపిణీ



సిరిసిల్ల: పట్టణంలోని ఎంపీపీఎస్ వెంకంపేట పాఠశాలలో వందమంది విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్‌ను బుధవారం దాతలు అందించారు. స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు కె.ఆంజనేయులు, కార్యదర్శి శ్రీపతి కాశీరాం, కె.రమేష్, డి.సతీశ్, జి.గోవర్ధన్ ఎంఈవో దూస రఘుపతి చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలను సన్మానించారు. పాఠశాల ఇన్‌చార్జి సీ హెచ్ రాణి, టీచర్లు కె.పద్మ, వి.సౌభాగ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● ఘనంగా పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట: మండలంలోని రహీంఖాన్‌పేటలో బుధవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు మహిళలు నెత్తిన బోనాలతో, డప్పు చప్పుళ్ల, శివసత్తుల పూనకాల మధ్య అమ్మవారికి ఆలయానికి తరలివెళ్లారు. నైవేద్యాలు సమర్పించి మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు.

● వైకుంఠధామ పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

బోయినపల్లి: మండలంలోని రత్నంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని శ్మశాన వాటిక పరిస్థితి అధ్వానంగా మారిందని సీపీఎం మండల కార్యదర్శి గురజాల శ్రీధర్ ప్రకటనలో పేర్కొన్నారు. వైకుంఠధామం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం లేదని, దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే వైకుంఠధామం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా ఆయనకోరారు.

● రైతుల సమస్యలు పరిష్కరించాలి

వీర్నపల్లి: మండలంలో రైతుల సమస్యలు పరిష్కరించాలని మండల మార్కెట్ కమిటీ సభ్యులు బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కోరారు. ఈ మేఉరకు బుధవారం హైదరాబాద్‌లో మంత్రిని మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ డైరెక్టర్ భూక్యా మదన్ లాల్ మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. మండలంలో గోదాం నిర్మాణం, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు స్థలం ఏర్పాటు, మార్కెట్ కమిటీ భవన నిర్మాణం కోసం వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

పౌష్టికాహారం అందించాలి



అంగన్‌వాడీ టీచర్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం

వీర్నపల్లి: అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం అన్నారు. బుధవారం మండలంలోని గర్జనపల్లి, అడవిపదిర, లాల్‌సింగ్ తండా, రంగంపేట, ఎర్రగడ్డతండా, మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు శాతం పెంచాలన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

ముస్తాబాద్: నామాపూర్ మోడల్ స్కూల్‌లో పీజీటీ గణితం ఉపాధ్యాయ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నర్సింహారాజు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 21లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గంటల ప్రతిపాదికన పనిచేయడానికి ఆసక్తిగల అభ్యర్థులు పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ఉచిత వైద్యశిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వేములవాడఅర్బన్: వేములవాడ ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ సిబ్బందికి, ప్రయాణికులకు మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ శిబిరంలో 220 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్, వైద్యులు, ఆర్టీసీ ఉద్యోగులు తదిరులు ఉన్నారు.

కార్యవర్గం ఎన్నిక



గంభీరావుపేట: మండలకేంద్రంలోని శ్రీ మల్లికార్జున యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొక్కు బాలమల్లు, ఉపాధ్యక్షుడిగా మారవేని మల్లేశం, పిల్లి మల్లయ్య, కార్యదర్శిగా రాజం పరుశరాములు, సహాయ కార్యదర్శిగా పిల్లి బాలయ్య, కోశాధికారిగా పరుశరాములు, సలహాదారులుగా పిల్లి గంగయ్య, అంబటి అనిల్, పిల్లి మహేశ్, మారవేని మహేశ్ ఎన్నికయ్యారు.

మధ్యమానేరు ప్రాజెక్టు సందర్శన

బోయినపల్లి: మిడ్‌మానేరు ప్రాజెక్టు నీరు లేక వెలవెలబోతుందని, ప్రాజెక్ట్ సామర్థ్యం 27.50 టీఎంసీలు కాగా ప్రస్తుతం తక్కువ గా నీరు ఉందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. బుధవారం మిడ్‌మానేరు ప్రాజెక్టును సందర్శించారు.

మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారం



కోనరావుపేట: మండలంలోని సుద్దాల ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు నగదు పురస్కారం మెమెంటో అందించారు. పాఠశాలకు చెందిన అలువాల సాయితేజకు రూ. 3,500 అలిపిరి అశ్వంక్‌కు రూ. 2,500 అలువాల అజయ్‌కు రూ.2,000 రొక్కం అశ్వార్థకు రూ.1000 చొప్పున నగదు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో మురళినాయక్, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎరవెల్లి నాగరాజు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేశ్, హెచ్‌ఎం మంజుల, ఎరవెల్లి విజయ్,సుంకరి రెడ్డి, బుర్ర రమేశ్, దొబ్బల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ఎల్లారెడ్డిపేటలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



ముస్తాబాద్‌లో ..

ఎల్లారెడ్డిపేట: సీఎం రేవంత్‌రెడ్డి రైతుల పక్షపాతి అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయడాన్ని స్వాగతిస్తూ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఏ రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, నాయకులు బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్, వంగ గిరిధర్‌రెడ్డి, సాహెబ్, రాజేందర్, శ్రీనివాస్‌రెడ్డి, బాబు, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: రైతు భరోసా నిధుల విడుదలపై ముస్తాబాద్‌లో సీఎం రేవంత్‌డ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. సీఎం చిత్రపటంతో రాజీవ్‌చౌక్ నుంచి ముస్తాబాద్ పురవీధుల గుండా భారీ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, వైస్‌చైర్మన్ వెల్మల రాంరెడ్డి, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, జిల్లా కార్యదర్శులు మిర్యాల్‌కార్ శ్రీనివాస్, పెద్దిగారి శ్రీనివాస్, మట్ట రమణారెడ్డి, తిరుపతి, నరేశ్, ప్రశాంత్, బాల్‌రెడ్డి, భాను, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ఇల్లంతకుంట: ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎంఏ ఫరూక్ అన్నారు. బుధవారం మండలంలోని వల్లంపట్లలో రెవెన్యూ సదస్సు నిర్వహించి 66 దరఖాస్తులు స్వీకరించినట్టు తెలిపారు. గొల్లపల్లిలో 36 దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు సంతోష్, శశి, వీఆర్వో సింగారెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

మద్యంతాగి వాహనాలు నడిపితే జైలుకే



డ్రంకెన్ డ్రైవ్ చేస్తున్న పోలీసులు

చందుర్తి: మద్యంతాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఎస్సై జిల్లెల రమేశ్ అన్నారు. మండలంలోని మల్యాల పెద్దమ్మ దేవాలయం వద్ద డ్రంకన్ డ్రైవ్, వాహనాల తనిఖీ బుధవారం రాత్రి నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన ఇన్సూరెన్స్‌ను తప్పకుండా ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవన్నారు.

'ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి'

ఎల్లారెడ్డిపేట: దుమాల ఏకలవ్య గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మీసం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా పాఠశాలలో పనిచేస్తున్న వారిని విధుల్లోంచి తొలగించడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వారు చేసిన సేవలను గుర్తించి కనీస వేతనాలు అమలు చేస్తూ.. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. దుమాల పాఠశాల నుంచి తొలగించిన సుజాత, నిర్మల, బాలును విధుల్లోకి తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు రజిత, మంజుల, లావణ్య, రాకేష్, నరేశ్ మల్లేశం తదితరులున్నారు.

మోదీతోనే అభివృద్ధి సాధ్యం



బాపుసాయిపేటలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

కోనరావుపేట: మండలంలోని బాపుసాయిపేటలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమంనిర్వహించారు. వికసిత్ భారత అమృత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. బైరగోని సురేశ్, బొల్లారం తిరుపతి, బర్కం రమేశ్, సురభి సురేశ్ రావు, కర్నలకిట్టి స్వామి, చెప్యాల శంకర్, ఎక్కల దేవి వేణు, అన్నబోయిని అభి, దాసరి అమృతి, దాసరి రవి, పంబల భద్రయ్య, చీటీ వినయ్, చిగుర్ల పర్శరాములు, చిలుక ధర్మపురి, అంగోత్ సంతోష్, లాలారాకీ, సంభ శ్రీనివాస్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.